


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 276 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 17-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-




వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## తెలంగాణకు మంచి పేరు తేవాలని సూచన..




**హైదరాబాద్, జులై 16 (వన్‌నేషన్):** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధిపై స్పష్టమైన కార్యా చరణతో ముందుకు సాగుతోందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ క్రీడాకారులంతా భారతదేశ ప్రతిష్ఠను పెంచే స్థాయి ఆటగాళ్లుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వీజ=ఎ=ణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీజీ-20 లీగ్ విజేత హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గెలుపొందిన ఆటగాళ్లను ముఖ్యమంత్రి అభినందిస్తూ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు రేవంత్ సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక క్రీడా విధానాన్ని (స్పోర్ట్స్ పాలసీ) రూపొందించామని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలూ కల్పిస్తున్నామని అన్నారు. వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రేవంత్ తెలిపారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలకు హైదరాబాద్ వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతు న్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణా లకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే స్పష్టమైన లక్ష్యం, ఏకాగ్రత అవసరమని ఈ సందర్భంగా క్రీడాకారులకు రేవంత్ రెడ్డి సూచించారు. ఎంచుకున్న రంగంపై గౌరవం, ఆసక్తి ఉంటేనే ఉన్నత స్థాయికి చేరుకోగలమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు టీజీ-20 మంచి వేదికగా నిలుస్తోందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులందరికీ ఆయన మరోసారి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు.

## అమరావతిలో తొలిసారి జగన్నాథ రథయాత్ర.. సంప్రదాయ క్రతువులతో ప్రారంభించిన సీఎం చంద్రబాబు..




**అమరావతి, జులై 16 (వన్‌నేషన్):** రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు. అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం.. ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ఇక నుంచి ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి కార్యక్రమాన్ని అమరావతిలోనూ చేపట్టడం ఆనందంగా ఉందని సీఎం పేర్కొన్నారు.

### ఇస్కాన్, అక్షయపాత్ర సేవలు అభినందనీయం..

ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు చక్కగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు

2లో

## నమస్తే ఎమ్మిగనూరు- ప్రజా సమస్యలపై పోరుబాట

**ఎమ్మిగనూరు రూరల్ జులై 16 MD యూసుఫ్ (వన్ నేషన్):** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డికి గంజహళ్లి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి గంజహళ్లి గ్రామంలోని బడేసాబ్ దర్గా వద్ద ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, వ్యవసాయ మరియు వ్యాపార రంగాలు మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు రాజీవ్ రెడ్డి గారు తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు అందజేసిన వినతిపత్రాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదుపరి గ్రామ చెరువును పరిశీలించిన రాజీవ్ రెడ్డి గారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ మట్టి తరలింపును అరికట్టాలని మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా ప్రజలకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు సూపర్ సిక్స్ హామీల పేరుతో మోసపోయారని పేర్కొంటూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అమలు చేసిన సంక్షేమ పథకాలను, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన నాలుగు బూత్‌ల బీఎల్ఏలను శాలువాలతో సన్మానించి అభినందించారు. తదుపరి గంజహళ్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించి, బూత్ లెవెల్ ఆఫీసర్ (దీూా)తో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. గ్రామంలో ఓటరు జాబితా ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, 2029 ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువస్తారని రాజీవ్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గంజహళ్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చార్మినార్ హరిబౌలి బంగారు మైసమ్మ దేవాలయం నుండి జగదాంబ అమ్మ బైలెల్లి నాది జగదాంబ తల్లి

**- ఆషాఢమాసం పాతనగర బోనాల ఉత్సవాలలో గోల్కొండ శ్రీ బగదాంబ అమ్మకు తొలి బంగారు బోనం - బంగారు బోనం ఎత్తుకున్న జోగిని అవిక - భాగ్యనగర్ ఉమ్మడి ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బంగారు బోనం ఊరేగింపు**



**హైదరాబాద్, జులై 16 (వన్‌నేషన్):** ఆషాఢమాసం పాతనగర బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సప్తమాత్రికలకు సప్త బోనాలులో భాగంగా భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షుడు ఎం. మధు సూదన్ యాదవ్ ఆధ్వర్యంలో చార్మినార్ హరిబౌలి బంగారు మైసమ్మ దేవాలయం నుండి అంగరంగ వైభవంగా బంగారు బోనం ఊరేగింపు బయలుదేరినది. గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి గురువారం తొలి బంగారు బోనం సమర్పించారు. గోల్కొండ శ్రీ జగదాంబిక అమ్మవారికి బంగారు బోనం ఊరేగింపు భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులతో

4లో

## గరిటెపల్లి మహేంద్ర కుటుంబాన్ని పరామర్శ



**అమరావతి, జులై 16 (వన్‌నేషన్):** కృష్ణా జిల్లా, గుడివాడ రూరల్ మండలం, సిద్ధాంతం - వేల్పూరు గ్రామం; ఓంగోలు పట్టణము లో మన సంఘీయుడు దారుణ హత్యకు గురైన గరిటెపల్లి మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి అండగా నిలిచి ఓదార్చడం జరిగినది. నాయీబ్రాహ్మణ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సర్వీసెస్ మరియు భారతరత్న కర్పూరి ఠాకూర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ వీ. రవీంద్రనాథ్ బాబు, IPS (రిటైర్డ్) మరియు CEO శ్రీ దీ. రామారావు, IAS (రిటైర్డ్) ఆదేశానుసారంగా శ్రీ G.V. రాఘవేంద్రరావు, వైస్ ప్రెసిడెంట్, భారతరత్న కర్పూరి ఠాకూర్ ఛారిటబుల్ ట్రస్ట్, శ్రీ మల్కాపురం కనకారావు, రాష్ట్ర సంక్షేమ సంఘ అధ్యక్షులు, శ్రీ గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, ఉద్యోగ సంఘ నాయకులు, శ్రీ ప్రసాద్ సీనియర్ జర్నలిస్ట్, పల్లెబాట న్యూస్, శ్రీ భాను శంకర్, శ్రీ లక్ష్మయ్య, శ్రీ మహేష్, శ్రీ స్వామి గార్లు, శ్రీ ప్రాకర్ల వేణుబాబు, శ్రీ చీ. ఏసుబాబు, శ్రీ ఖ. మురళి, శ్రీ ప్రాకర్ల శివ గార్లు, కృష్ణా జిల్లా నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘ నాయకులు, యూత్ యువనాయకుడు శ్రీ తెన్నేటి సోముశేఖర్ తదితరులు హాజరై మహేంద్ర కుటుంబానికి అండగా నిలిచారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని యావత్ నాయీబ్రాహ్మణ సమాజం తరపున విజ్ఞప్తి చేస్తున్నాము.

కుటుంబానికి అందజేసిన ఆర్థిక సహాయం వివరాలు: 1. నాయీబ్రాహ్మణ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సర్వీసెస్ మరియు భారతరత్న కర్పూరి ఠాకూర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా - రూ. 1,39,500/- 2. కృష్ణా జిల్లా నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం, GV రాఘవేంద్రరావు గారు=1500పామర్రు వారి ద్వారా - రూ. 7,000/- 3. శ్రీ ఖ. మురళి గారు - రూ. 2,000/- 4. శ్రీ N. ఏసుబాబు - రూ. 2,000/- 5. శ్రీ ప్రాకర్ల వేణుబాబు - రూ. 3,000/- మొత్తం సహాయం : రూ. 1,48,000/-. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని

# రామన్నపేటలో మహాధర్నా

**- విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి - ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు - పల్లగొర్ల మోదీరాందేవ్**



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 16 (వన్ నేషన్):** రామన్నపేట విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నా నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ వీూఆర్.కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్న గారి ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అక్కినపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు

రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి,, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున వీూ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య,ఝూూ ఊరెళ్ళ మహేష్ బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు..

## కే కే కమిటీకి రేపు ఉద్యమకారులు హాజరు కావాలి



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 16 (వన్ నేషన్):** ఉద్యమ కారుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కే కే కమిటీకి రేపు అనగా తేదీ 17. 07. 26 న హైదరాబాద్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని ఉద్యమకారులు హాజరు కావాలని ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య నోముల శంకర్ లు కోరారు. రేపు హైదరాబాద్ లో సెక్రటేరియట్ ముందు గల అమర జ్యోతి భవనంలో ఉమ్మడి వరంగల్ ,ఖమ్మం ,నల్లగొండ జిల్లాలకు సంబంధించిన ఉద్యమ కారులతో కే కే కమిటీ బృందం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కమిటీకి మన సలహాలు ,సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. మన ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.






**హైదరాబాద్, జులై 16 (వన్‌నేషన్): హైదరాబాద్ కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణ రావు.. ఈ సందర్బంగా ఎ. పి ట్రావెల్స్ కార్గో సర్వీసెస్ రాజేష్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ 2019 లో టేకోవర్ చేసిన ఈ సర్వీసెస్ విజయా వంతంగా సాగిస్తున్నాం, 22 వాహనాలతో మొదలైన మా ట్రావెల్స్ కార్గో ఇప్పుడు 41 చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని,మా బేస్ కస్టమర్స్ 100% కస్టమర్ సాటిస్ఫాక్షన్ ఉంటుంది అని పేర్కొన్నారు.**

## గోల్కొండ బోనాల సందర్భంగా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న క్షమిత ఈటెల



**కూకట్పల్లి ప్రతినిధి, జూలై 16 (వన్ నేషన్):** గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కోడలు క్షమిత ఈటెల మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందిన అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ 117 వ డివిజన్ మూసాపేట మాజీ అధ్యక్షులు పిట్ల మనోహర్ బిజెపి నాయకులు కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## వర్షాలు కురవాలని గ్రామదేవతలను వేడుకున్న మహిళలు

### బొడ్రాయికి నీళ్లు పోసిన గ్రామస్తులు



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 16 (వన్ నేషన్):** రామన్నపేట మండలం తుర్కపల్లి, గ్రామంలో గ్రామ ప్రజలు వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకుంటూ గ్రామంలో ఉన్న బొడ్రాయికి బోనం పెట్టి నీళ్లు పోయడం జరిగినది. గ్రామస్తులంతా గ్రామదేవతలను వేడుకొని గ్రామ ప్రజలను కాపాడాలని వర్షం వస్తే పాడిపంటలు చల్లగా ఉంటాయని అమ్మవారిని వేడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ కన్నెబోయిన మల్లయ్య,వార్డ్ మెంబర్లు నకిరేకంటి ప్రశాంత్, చిట్టి మల్ల చంద్రకళ. చిట్టి మల్ల. లక్ష్మి, చిట్టిమల్ల అంజయ్య గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామదేవతలను వేడుకున్నారు.

## ఎంగలి రాఘవేందర్ చేసిన చిత్రాలు




**హైదరాబాద్, జులై 16 (వన్‌నేషన్):** ఎంగలి రాఘవేందర్ చిత్రాలు కాంతి, రంగు, జ్ఞాపకం, సమకాలీన దృశ్య అనుభవాల మధ్య ఉన్న సంబంధాన్ని అన్వేషిస్తాయి. ఆయన కాంతిని కేవలం భౌతిక వెలుగుగా కాకుండా, భావోద్వేగం, అనుభూతి, గుర్తింపు, కాలానికి ప్రతీకగా ఆవిష్కరిస్తారు. నేటి డిజిటల్ యుగంలో మనిషి అనుభవిస్తున్న కొత్త రకాల వెలుగులు, ప్రతిబింబాలు, దృశ్య మార్పులు ఆయన చిత్రాల్లో ప్రధాన అంశాలుగా కనిపిస్తాయి. ఈ చిత్రాల వెనుక కళాకారుడి గ్రామీణ నేపథ్యం, కుటుంబ చేనేత సంప్రదాయం ముఖ్యమైన ప్రేరణగా నిలిచాయి. చేనేత వస్త్రాలకు అద్దే ప్రకాశవంతమైన రంగులు, వాటి మెరుపు, రంగుల పరస్పర సంబంధం ఆయన దృశ్యభాషకు మూలాధారమయ్యాయి. ఫోటోగ్రఫీ, డిజిటల్ మీడియా పూర్వం నుండి వివిధ కళాకారులు కాంతిని ఎలా చిత్రించారో అధ్యయనం చేస్తూ, ఆ సంప్రదాయాన్ని సమకాలీన దృష్టితో పునర్నిర్వచించే ప్రయత్నమే ఈ చిత్రాల ప్రత్యేకత. ఈ విధంగా ఎంగలి రాఘవేందర్ చిత్రాలు కాంతిని ఒక దృశ్య అంశంగా మాత్రమే కాకుండా, జీవితం, సంస్కృతి, జ్ఞాపకం, మారుతున్న కాలానికి ప్రతీకగా ప్రేక్షకుల ముందుంచుతాయి.



# ఎస్సీ స్మశాన వాటిక ప్రహరీ గోడను నిర్మించండి

**- దళితులంతా ఏకమై మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం - డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న**



ఎమ్మిగనూరు, జూలై 16 (వన్ నేషన్): ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సీ స్మశాన వాటిక ప్రహరీ గోడ పడమర వైపు కూలిపోయి కొన్నేళ్లు గడుస్తున్నా పునర్నిర్మాణం చేయడంలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. గురువారం ఎస్సీ కాలనీకి చెందిన ఓ మహిళ మృతి చెందడంతో అంత్యక్రియలకు వెళ్లిన ప్రజల విజ్ఞప్తి మేరకు కదిరి కోట ఆదెన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్ లతో కలిసి కూలిపోయిన స్మశాన వాటిక ప్రహరీ గోడను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పట్టణాలలో అన్ని వర్గాల స్మశాన వాటికలు అభివృద్ధికి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో స్మశానాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టకపోవడం శోచనీయమని ఆవేదన చెందారు. ఎస్సీ స్మశాన వాటికలో అంతర్గత రోడ్లు, కూలిన ప్రహరీ గోడ నిర్మాణం, ప్రహరీ చుట్టూ మొక్కలు పెంపకం, కాటి కాపరికి గది నిర్మాణం, లైటింగ్, నీటి సౌకర్యాలు కల్పించేలా కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఎస్సీ స్మశాన వాటిక పనులను ప్రారంభించక పోతే దళితులంతా ఏకమై మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అప్పటికీ అధికారుల స్పందించకపోతే దళితుల మద్దతుతో సామాజిక స్పృహ కలిగిన వారిని కమిటీగా ఏర్పాటు చేసి విరాళాలు సేకరించి మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుడతామన్నారు.

# నమస్తే ఎమ్మిగనూరు - ప్రజా సమస్యలపై పోరుబాట



గోనెగండ్ల, జూలై 16 కాసిం (వన్ నేషన్): ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారికి గంజహళ్లి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి గంజహళ్లి గ్రామంలోని బడేసాబ్ దర్గా వద్ద ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు



సుఖసంతోషాలతో ఉండాలని, వ్యవసాయ మరియు వ్యాపార రంగాలు మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు రాజీవ్ రెడ్డి గారు తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు అందజేసిన వినతిపత్రాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదుపరి గ్రామ చెరువును పరిశీలించిన రాజీవ్ రెడ్డి గారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ మట్టి తరలింపును అరికట్టాలని మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా ప్రజలకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు సూపర్ సిక్స్ హామీల పేరుతో మోసపోయారని పేర్కొంటూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అమలు చేసిన సంక్షేమ పథకాలను, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన నాలుగు బూత్‌ల బీఎల్ఏలను శాలువాలతో సన్మానించి అభినందించారు. తదుపరి గంజహళ్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించి, బూత్ లెవెల్ ఆఫీసర్ (BLO)తో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. గ్రామంలో ఓటరు జాబితా ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, 2029 ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువస్తారని రాజీవ్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గంజహళ్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చార్మినార్ హరిబౌలి బంగారు మైసమ్మ దేవాలయం నుండి జగదాంబ అమ్మ బైలెల్లి నాది జగదాంబ తల్లి

(1వ పేజీ తరువాయి)

ఉదయం 9గంటలకు పోతరాజులు భాజపజయం త్రీయులతో సాంప్రదాయ బద్దంగా ఊరేగింపు బయలుదేరి గోల్కొండకు చేరుకోగా మంత్రులు పున్నం ప్రభాకర్ కొండా సురేఖ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షుడు ఎం. మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కె. విష్ణు గౌడ్, ఉమ్మడి కమిటీ మాజీ చైర్మన్ లు గాజుల అంజయ్య, పొటేల్ సదానంద్ యాదవ్, జనగామ మధుసూధన్గౌడ్, బల్వంత్ యాదవ్, వివిధ ఆలయ కమిటీ ప్రతినిధులు ఎర్మనీ కైలాష్, బుల్లెట్ శ్రీధర్, హంసరాజ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, కె ఎస్ ఆనంద్, దత్తా త్రేయ, స్వబోద్ యాదవ్, రాము గౌడ్, బి వై శ్రీకాంత్, దినేష్, శశాంక్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై పంటల బీమా భారం మోపడం దారుణం

**- పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరించాలి - వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి**




ఎమ్మిగనూరు, జూలై 16 (వన్ నేషన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులపై (పంటల బీమా) పేరుతో టీడీపీ ప్రభుత్వం అదనపు ఆర్థిక భారం మోపడం అత్యంత దురదృష్టకరమని, రైతు వ్యతిరేక చర్యగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి గురువారం పేర్కొన్నారు. 2019 నుండి 2024 వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులపై ఒక్క రూపాయి భారం పడకుండా పంటల బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించింది. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఆ ప్రభుత్వం రైతుకు అండగా నిలిచింది. కానీ ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం రైతుల నుంచే పంటల బీమా ప్రీమియం పేరుతో డబ్బులు వసూలు చేస్తూ రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయి. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. అప్పుల ఊబిలో ఉన్న రైతులు రోజువారీ ఖర్చులకే ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో ఎకరాకు వేల రూపాయల చొప్పున పంటల బీమా ప్రీమియం ఎలా చెల్లించగలరని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం, రైతు జేబులో చేయి పెట్టి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు. పంటల బీమా రైతుకు రక్షణగా ఉండాలి గానీ, రైతుపై భారంగా మారకూడదు.

అంతేకాకుండా పంటల బీమా ప్రీమియం చెల్లించేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా అత్యంత తక్కువగా ఉండటం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలామందికి సమాచారం తెలిసేలోపే గడువు ముగిసిపోయింది. చివరి రోజుల్లో నెట్ సెంటర్ల వద్ద రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు గంటల తరబడి క్యూల్లో నిలబడి తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రభుత్వం సరైన ప్రచారం చేయకుండా, తగినంత సమయం ఇవ్వకుండా రైతులను నెట్ సెంటర్ల చుట్టూ తిప్పడం పూర్తిగా పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం.

రైతుల కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం, రైతులను అవస్థలకు గురిచేసి వారి సమయాన్ని డబ్బును వృథా చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పే ముందు రైతుల కష్టాలను అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాం. రైతుల నుంచి పంటల బీమా ప్రీమియం వసూలు చేయడం వెంటనే నిలిపివేసి, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ మాదిరిగానే పంటల బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించేలా తక్షణ నిర్ణయం తీసుకోవాలి.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతుపై భారాలు మోపడం కాదు, రైతుకు భరోసా ఇవ్వడమే ప్రభుత్వ బాధ్యత. రైతు వ్యతిరేక నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు.

# నాగోల్ బండ్లగూడలోని శ్రీ కాత్యాయిని ఆలయంలో ఘనంగా రాజ్ కుమార్ తులసి కుమారి వివాహ వేడుకలు



నాగోల్/వన్ నేషన్ : నాగోల్ బండ్లగూడ లోని శ్రీ శక్తి పీఠం లోని ఏకశిలా రూపంతో 18 అడుగులో కొలువై ఉన్న శ్రీ కాత్యాయని ఆలయంలో పీఠం వ్యవస్థాపకులు శక్తి ఉపాసకులు, ఠాకూర్ సూర్య ప్రతాప్ సింగ్, వారి కుమారులు పీఠాధిపతులు ఠాకూర్ సుధీర్ సింగ్, ఠాకూర్ డాక్టర్. సునీల్ సింగ్, ఠాకూర్ డాక్టర్. శక్తి సింగ్ ఆధ్వర్యంలో జూన్ 21వ తేదీ 2026 సమయం 11 గంటలకు రాజ్ కుమార్ తులసి కుమారి వివాహం ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు శ్రీ ఠాగూర్ సూర్య ప్రతాప్ సింగ్, పీఠాధిపతులు ఠాకూర్ సుధీర్ సింగ్, ఠాకూర్ డాక్టర్. సునీల్ సింగ్, ఠాకూర్ డాక్టర్. శక్తి సింగ్ పిల్లాపాపలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దంపతులను దీవించారు ఆశీర్వదించారు. ఈ వివాహం ఎలా జరిగిందంటే ఆ రోజుల్లో జరిగే వివాహాలను తలపించే విధంగా చక్కగా అంతటి సాంప్రదాయక బద్ధంగా హైందవ వివాహాల అనుగుణంగా సన్నాయి మేళంతో బాజా వాయిద్యాలతో ఎంతో మేళా వింపుగా ఆహ్లాదకరంగా జరిగింది. ఈ వివాహానికి భక్తులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్ కుమార్ తులసి కుమారి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం రాజ్ కుమార్ తులసి కుమారి దంపతులు



ఆలయ వ్యవస్థాపకులు శ్రీ ఠాగూర్ సూర్య ప్రతాప్ సింగ్, పీఠాధిపతులు ఠాకూర్ సుధీర్ సింగ్, ఠాకూర్ డాక్టర్. సునీల్ సింగ్, ఠాకూర్ డాక్టర్. శక్తి సింగ్, వివాహానికి పెద్ద ఎత్తున పాల్గొన్న వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివాహం తమ ఇష్టదైవం శ్రీ కాత్యాయని ఆలయంలో జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. వివాహం అనంతరం భక్తులు, ఆలయ సేవకులు, కుటుంబ సభ్యులు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ వేడుకగా అందర్నీ ఆకట్టుకున్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**